విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 06, జూన్ 2025

సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలం

12న వైయస్ షర్మిల నంద్యాలకు రాక ..

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : ఈ నెల 12న నంద్యాల పార్లమెంట్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి వస్తున్నారనీ, మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా కొత్త సూరజ్ గ్రాండ్ హోటల్ లో సమావేశం జరుగునని, కావున కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు అందరు కూడా తప్పక హాజరై విజయవంతం చేయాలని నంద్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు, ఏఐసిసి మెంబర్ లక్ష్మీ నరసింహ యాదవ్ కోరారు. ప్రజల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని, ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని, రాష్ట్రంలో రైతులు, పేదలు, నిరుద్యోగులు, సామాన్య, మధ్య తరగతి ప్రజలు, ఉద్యోగులు ఇబ్బందులకు గురవుతున్నారని, వీరి సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆరోపించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ చాకలి పుల్లయ్య, పట్టణ అధ్యక్షుడు దాసరి చింతలయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి రియాజ్, నాయకులు రజాక్ వలి, ఎస్ వైడి ప్రసాద్, చాబోల్ సలాం, అహ్మద్ భాయ్, బిలాల్, శ్రీనివాసులు అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని నంద్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, ఏఐసీసీ సభ్యులు జంగిటి లక్ష్మి నరసింహా యాదవ్ అన్నారు. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నంద్యాల జిల్లా అధ్యక్షుడు జె.లక్ష్మి నరసింహా యాదవ్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని, ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఆంధ్ర ప్రదేశ్‌లో కూటమీ ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముస్లిం మైనారిటీ స్టేట్ సెక్రటరీ శంసుల్ హాక్ , ఆళ్లగడ్డ మండల అధ్యక్షులు హుసేన్ బాషా, మహబూబాబాద్ బాషా, హరుణ్, శంకర్ రెడ్డి, షాదీక్, టైగర్ బాషా, చిన్న పులి తదితరులు పాల్గొన్నారు.

రైతులు శాస్త్రీయ సలహాలు పాటించాలి

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్ : రైతులు శాస్త్రీయ సలహాలు పాటించాలని భారత వ్యవసాయ పరిశోధన మండలి శాస్త్రవేత్త డాక్టర్ వెంకటేశ్వర్లు, కె.వి.కె శాస్త్రవేత్తలు కృష్ణమూర్తి, ఆదినారాయణ సూచించారు. మండలంలోని నల్ల కాలువ, బాపనంతపురం, పిన్నాపురం గ్రామాలలో కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ, భారత వ్యవసాయ పరిశోధన మండలి సంయుక్త ఆధ్వర్యంలో కృషి విజ్ఞాన కేంద్రం యాగంటి పల్లె ద్వారా వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు శాస్త్రీయ సలహాలు పాటించి పెట్టుబడి ఖర్చు తగ్గించుకొని వ్యవసాయం లాభసాటిగా మార్చుకోవాలని సూచించారు. మొక్కజొన్న, కంది, వరి, మినుము పంటలలో సస్యరక్షణ చర్యలు విత్తన శుద్ధి, తెగుళ్ళు, పురుగుమందుల యాజమాన్యం పద్ధతులపై అవగాహన కల్పించారు. సహాయ వ్యవసాయ సంచాలకులు ఆత్మకూరు బి ఆంజనేయ, మండల వ్యవసాయ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రైతులు విచక్షణ రహితంగా ఎరువులు, పురుగుమందులు వాడ రాదని భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులు వేసుకోవాలని సూచించారు. రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటించి నాణ్యమైన ఉత్పత్తులను పొందాలని తెలిపారు. వ్యవసాయ శాఖ అందిస్తున్న ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. పట్టుశ్రమ శాఖ అధికారిని అరుణ మాట్లాడుతూ రైతులు పట్టు పరిశ్రమ యొక్క లాభాలను రైతులకి వివరించారు. నల్ల కాలువ గ్రామ సర్పంచ్ వెంకటరమణ, వెంకటాపురం సర్పంచ్ గంగా దేవి, బాపనంతపురం సర్పంచి దర్గయ్య, ఏఈఓ లతమ్మ, రాజశేఖర్, రైతు సేవా కేంద్ర సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ప్రపంచ పర్యావరణ దినోత్సవం

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్ : ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా ఆదేశాల మేరకు గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో ఆత్మకూరు పట్టణం, మండలంలోని ప్రభుత్వ లేఔట్ల నందు గృహ నిర్మాణాలను పూర్తి చేసుకుని లబ్ధిదారులకు ప్రతి ఇంటికి రెండు మొక్కలు నాటడం జరిగిందని అసిస్టెంట్ ఇంజనీర్ ఉమామహేశ్వర్ రెడ్డి గురువారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూన్ 5న ప్రపంచవ్యాప్తంగా పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకుంటరన్నారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్లు నాయక్, రామకృష్ణ, డీఈవో సాయి పాల్గొన్నారు.

ఘనంగా వనమోత్సవం కార్యక్రమం

విశాలాంధ్ర - బండి ఆత్మకూరు : మండలంలోని బి కోడూరు, జిసి పాలెం, బండి ఆత్మకూరు గ్రామాలలో ఘనంగా వనమోత్సవం చేసి ఉపాధి కూలీలతో చెట్లు నాటించారు. అనంతరం జిసి పాలెం సర్పంచ్ లింగారెడ్డి మాట్లాడుతూ పర్యావరణంలో కాలుష్యం అంటే పర్యావరణాన్ని నీరు, గాలిలోకి హానికరమైన పదార్థాలను జోడించడం ద్వారా కలుషితం చేసి పక్రియ కాలుష్యం వల్ల పర్యావరణంలో చెడు ప్రభావం ఏర్పడుతుంది ఆ చెడు ప్రభావం వల్ల అన్ని రకాల జీవులకు మునగడకే ముప్పు ఏర్పడుతుందన్నారు. కార్యక్రమంలో టిడిపి అధ్యక్షుడు బైరెడ్డి లక్ష్మిరెడ్డి, టిడిపి నాయకులు భరద్వాజ్ శర్మ, కంచర్ల మనోహర్, బూత్ కన్వీనర్ అంజాద్, అధికారులు ఎంపీడీవో దస్తగిరి, ఎపిఓ వసుధ,టీఏలు రోజా,రాణి,లింగమయ్య,తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

విశాలాంధ్ర - డోన్ రూరల్ : పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని నంద్యాల జిల్లా ఎస్ పి అధిరాజ్ సింగ్ అన్నారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పట్టణంలో శిరిడి సాయి బాబా మందిర ఆవరణంలో నంద్యాల జిల్లా ఎస్ పి ఆదిరాజ్ సింగ్ రాణా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి, మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యతని, భవిష్యత్ తరాల కోసం పచ్చదనం పెంపొందించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలి అన్నారు. ఒక్కో మొక్క నాటడం వలన పర్యావరణానికి ఉపయోగం కలుగుతుందని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలి అని, పర్యావరణ పరిరక్షణ మన భవిష్యత్తు తరాలకు మనం అందించే ఆస్తి అని తెలిపారు. డోన్ డిఎస్పి శ్రీనివాసులు, సీఐ ఇంతియాజ్ భాష, హాజరయ్యారు. టీడీపీ యువ నాయకులు ధర్మవరం మన్నే గౌతమ్ కుమార్ రెడ్డి, డోన్ మండలం టిడిపి రైతు కమిటీ అధ్యక్షులు రామిరెడ్డి, బిసాయిబాబా కమిటీ సభ్యులు : బి డోన్ పట్టణ టిడిపి అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు, కందుకూరు పార్థసారథి, అడ్వకేట్ ఆలా మల్లికార్జున రెడ్డి, కొండా సురేష్, శ్రీరాములు పాల్గొన్నారు.

చెట్లు మానవాళి మనుగడకు జీవం

విశాలాంధ్ర - వెలుగోడు : నేటి మొక్కలు, రేపటి చెట్లుగా మారి మానవాళి మనుగడకు జీవంగా ప్రాణావాయువు అందిస్తాయని అధికారులు, నాయకులు అన్నారు. వెలుగోడులోని మోడల్ పాఠశాల, కస్తూరిభా పాఠశాల, మండల పరిషత్ కార్యాలయం, అటవీ శాఖ, మిగతా కార్యాలయాలు, పాఠశాలల ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటారు.తహసీల్దార్ శ్రీనివాసులు గౌడ్, ఎంపిడిఓ మధుసూదన రెడ్డి, ఎంఇఓ బ్రహ్మం నాయక్, టిడిపి నాయకులు శేషిరెడ్డి, మాజీ ఎంపిపి సీతమ్మ, మోమిన్ రసూల్, ఖలీల్, జనసేన నాయకులు శాలు బాషా ఉపాధ్యాయులు పాల్గొన్నారు

మిగులు సీట్ల భర్తీకి దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర-అవుకు: పట్టణంలోని ఆదర్శ పాఠశాలలో మిగులు సీట్ల భర్తీకి దరఖాస్తులు చేసుకోవాలి అని పాఠశాల ప్రిన్సిపల్ హేమీమా అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలలో మిగులు సీట్లకు దరఖాస్తులను తీసుకుంటున్నామని 6,7,8,9, ఇంటర్మీడియట్ లలో మిగిలిన సీట్ల భర్తీకి దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈనెల 5వ తేదీ నుండి 20వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. గతంలో పరీక్ష రాయన విద్యార్థులకు పాఠశాల స్థాయిలో 24వ తేదీన నిర్వహిస్తామని అన్నారు. ఎంపికైన విద్యార్థుల జాబితాను 25న ప్రదర్శిస్తామని 26న ధ్రువపత్రాలు అందజేస్తామని అన్నారు.

మొక్కల పెంపకంపై అవగాహన కల్పించండి

4లక్షల మొక్కలు నాటేందుకు ప్రణాళిక సిద్ధం

మంత్రి ఎన్ఎండి ఫరూక్, రాజకుమారి గణియా

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : పర్యావరణాన్ని పరిరక్షించి వాతావరణ సమతుల్యతకు ప్రజలందరూ భాగస్వాములై మొక్కలు నాటే కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టాలని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పిలుపునిచ్చారు. గురువారం నంద్యాల మునిసిపల్ హైస్కూల్ నందు ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా ఏర్పాటుచేసిన మొక్కలు నాటే కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్, ఫారెస్ట్ కన్జర్వేటర్ కృష్ణమూర్తి, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ మంజునాథ్, ఎంపీపీ ప్రభాకర్, డిఇఓ జనార్దన్ రెడ్డి, సామాజిక అడవుల డిఎఫ్ఓ నాగమనేశ్వరి తదితరులు పాల్గొని జ్యోతి వెలిగించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ వన మహోత్సవ కార్యక్రమం ద్వారా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రజల చేరువకు తీసుకెళ్లి వారిలో చైతన్యం రేకెత్తించి ఉద్యమ స్ఫూర్తితో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు. జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు వన మహోత్సవ కార్యక్రమ సందర్భంగా రాష్ట్రమంతటా కోటి మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు నాంది పలకాలన్నారు. నంద్యాల జిల్లా వ్యాప్తంగా నాలుగు లక్షల మొక్కలు నాటడానికి శాఖల వారీగా పక్కా ప్రణాళిక రూపొందించుకుని ఆ మేరకు మొక్కలు నాటడమే కాకుండా వాటి పరిరక్షణ బాధ్యత కూడా చేపట్టే విధంగా చర్యలు తీసుకుం టున్నట్లు కలెక్టర్ తెలిపారు. అంతకు ముందు ఫారెస్ట్ కన్జర్వేటర్ కృష్ణమూర్తి, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ మంజునాథ్, ఎంపీపీ ప్రభాకర్ రెడ్డి, డిఇఓ జనార్దన్ రెడ్డి తదితరులు మొక్కల పెంపకం, చెట్ల ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. నారాయణ కళాజాత బృందం వారి కళారూపం, గురురాజ స్కూల్ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఎన్సిసి విద్యార్థులు, పట్టణ స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ షాపులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

విశాలాంధ్ర - నంద్యాల అర్బన్: రేషన్‌ను పంపిణీ చేసే రేషన్ షాపులు ప్రజలకు అందుబాటులో ఉండేలా షాపులను ఏర్పాటు చేయాలని సిపిఐ పట్టణ కార్యదర్శి కే ప్రసాద్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. గత వైసిపి ప్రభుత్వం ఇంటి వద్దకే రేషన్ పంపిణీ చేసేందుకు ఏర్పాటుచేసిన వాహనాలను ప్రభుత్వం రద్దు చేసిందని కానీ రేషన్ షాపులను వార్డు ప్రజలకు అందుబాటులో ఉంచడం మరిచిపోయిందని ఆయన ఆరోపించారు. పట్టణంలోని ఆయా వార్డులోని ప్రజలు ఇంటి వద్దకే రేషన్ వాహనాలు వస్తాయని ఎదురుచూస్తున్నారని, వాహనాలు రద్దు చేసిన విషయం రెవిన్యూ అధికారులు, రేషన్ డీలర్లు గాని వార్డులలో ప్రచారం చేసి అక్కడి ప్రజలకు వివరించలేదన్నారు. ఇప్పటికీ వార్డుల్లోని ప్రజలు వాహనాల కోసం ఎదురుచూడడం జరుగుతుం దన్నారు. వార్డులలో ఉన్న ప్రజలు ఎక్కడో ఒక కిలోమీటర్లో దూరంలో ఉన్న రేషన్ షాపుల దగ్గరకు వెళ్ళి గంటల తరబడి నిలబడి రేషన్ తీసుకునే పరిస్థితి నెలకొందన్నారు. ఇందుకు ఉదాహరణగా నందమూరి నగర్ 38వ వార్డు ప్రజలు ఎక్కడో వైయస్సార్ నగర్ లో ఒక కిలోమీటర్లో ఉన్న రేషన్ షాప్ కు పోయి రేషన్ తీసుకోవాల్సిన పరిస్థితి ఉందని దగ్గరలో ఉన్న రేషన్ షాపులకు పోతే ఇక్కడ కాదు అక్కడికి పోండి అని చెబుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజలకు దగ్గరలో వార్డుకు రెండు రేషన్ షాపులు ఉండే విధంగా చర్యలు తీసుకొని వార్డు ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని అన్నారు.

మున్సిపల్ కార్మికులకు జీతాలు పెంచాలి

విశాలాంధ్ర-డోన్ : మున్సిపల్ కార్మికులకు జీతాలు పెంచాలని,మున్సిపల్ కార్మికుల సమస్యలపైన డోన్ నియోజకవర్గం ఏఐటీయూసీ అధ్యక్ష కార్యదర్శులు అన్వర్ అబ్బాస్ ఆధ్వర్యంలో డోన్ ఎమ్మెల్యే కోట్లకు సూర్య ప్రకాష్ రెడ్డికి గురువారం వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగంలో పని చేస్తున్న కార్మికులకు, వాటర్ ఆపరేటర్లు మోటార్ ఆపరేటర్లు ఎలక్ట్రిసిటీ విభాగం కంప్యూటర్ విభాగం పని ఒత్తిడి తగ్గించాలన్నారు. స్కిల్ అండ్ సెమీ స్కిల్డ్ తదితర విభాగంలో పనిచే స్తున్నటువంటి వారికి న్యాయం చేయాలన్నారు.కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. రిటైర్మెంట్ బెనిఫిట్ కల్పించాలని, టెక్నికల్ అండ్ నాన్ టెక్నికల,విధి నిర్వహణలో చనిపోయిన కార్మికునికి 10లక్షలు, విధి నిర్వహణలో అంగవైకల్యం కలిగిన కార్మికునికి ఐదు లక్షలు ఇవ్వాలి డిమాండ్ చేశారు. 15సంవత్సరాలుగా పనిచే స్తున్న వారిని రెగ్యులర్ చేయాలన్నారు. డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి స్పందిస్తూ మీ సమస్యలను ప్రభుత్వానికి చెప్తానని హామీ ఇవ్వడం ఇచ్చారు. మున్సిపల్ యూనియన్ నాయకులు జిల్లా కార్యదర్శి హరి, నాయకులు గౌస్,చంద్ర, భాస్కర్, అజయ్, సంజీవుడు తదితర మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన కూటమి నేతలు

విశాలాంధ్ర - బనగానపల్లె : ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన రాష్ట్రవ్యాప్తంగా కోటి మొక్కలు నాటే కార్యక్ర మంలో భాగంగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశానుసారం గురువారం పాతపాడు గ్రామంలో గ్రామపంచాయతీ సెక్రటరీ శకుంతల ఆధ్వర్యంలో సర్పంచ్ బెడుదల మహేశ్వర్ రెడ్డి జనసేన పార్టీ నాయకులు షేక్షావలి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు గ్రామ ప్రజలు ఉపాధి హామీ కార్మికులు పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - మిడుతూరు : పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయ సూర్య, నంద్యాల టిడిపి పార్లమెంట్ ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి అన్నారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని స్థానిక లక్ష్మీ చెన్నకేశవ హై స్కూల్ ఆవరణంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. తహసిల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో దశరథ రామయ్య,మండల కన్వీనర్ కాతా రమేశ్ రెడ్డి, నందికొట్కూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ సుధాకర్ యాదవ్, టిడిపి నాయకులు వంగాల శివరామిరెడ్డి, గుండం సర్వోత్తమ్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటండి పర్యావరణాన్ని కాపాడుకుందాం

విశాలాంధ్ర- కోవెలకుంట్ల: మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిక్షించండి అని నంద్యాల జిల్లా డిఈఓ జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం కోవెలకుంట్ల పట్టణంలోని ఉర్దూ స్కూల్ నందు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈవో ప్రకాష్ నాయుడు పెద్ద గ్రౌండ్లో మొక్కలు నాటి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఈఓ వెంకట్రామిరెడ్డి,ఎంఈఓ వెంకటసుబ్బయ్య,హెచ్ఎం రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో టీడీపీ నాయకుడు మృతి

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా : మండల కేంద్రంలోని కాశనగర్‌కు చెందిన టిడిపి నాయకులు భాషాపోగుచిన్న రాముడు గురువారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. చిన్న రాముడు మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న నందికొట్కూరు నియోజవర్గ ఎమ్మెల్యే గిత్త జయ సూర్య గురువారం జూపాడు బంగ్లా గ్రామానికి చేరుకొని ఆయన పార్థీవానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త జయ సూర్య మాట్లాడుతూ చిన్న రాముడు అకస్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందడం బాధాకరమన్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారిని ఓదార్చరు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రవికుమార్ యాదవ్, మాజీ సర్పంచ్ మద్దూరు సుధాకర్, శాలు,సుబ్బన్న, నరసింహ, శేఖర్,చిన్నస్వాన్న,మనీ,రాజశేఖర్,రాముడు,తదితరులు పాల్గొన్నారు.

భూసార పరీక్షలు తప్పనిసరి

విశాలాంధ్ర - రుద్రవరం : వ్యవసాయ రైతులు భూసార పరీక్షలకు అనుగుణంగా పంటలు సాగు చేసుకోవాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు శ్రీనివాస్, లక్ష్మీ ప్రియ లు తెలిపారు. గురువారం మండలంలోని చిత్రేనిపల్లె, ముకుందాపురం, తిమ్మనపల్లె గ్రామాలలో కృషి విజ్ఞాన కేంద్రం (కెవికె) యాగంటి పల్లి వారి ఆధ్వర్యంలో వికసిత్ కృషి సంకల్పఅభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా ఐ సి ఏఆర్-ఐఎంఆర్ (భారతీయ చిరుధాన్యాల పరిశోధన కేంద్రం) నుండి శాస్త్రవేత్త డాక్టర్ డి.శ్రీనివాస్, (కెవికె)యాగంటి పల్లె నుండి శాస్త్రవేత్త కె.లక్ష్మీ ప్రియ వ్యవసాయ విస్తరణ అధికారులు రాజు, ఫహీమా తబస్సుమ్ ఏటీఎం ఏ, ఏటీఎం హరిబాబు గ్రామ వ్యవసాయ సహాయకులు, ఫణి రాజశేఖర్, విజయరాణి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది శంకర్ మూడు గ్రామల రైతులతో పంటల యాజమాన్యం గురించి ముఖాముఖి చర్చ నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభం అయినందున రైతులు చేపట్టవలసిన విత్తన శుద్ధి, పచ్చి రొట్టె ఎరువులు వాడకం, భూసార పరీక్షల ఫలితాల అనుగుణంగా ఎరువుల యాజమాన్యం, మరియు పురుగు మందుల వాడుక గురించి, చిరుధాన్య పంటల ఉత్పత్తి గురించి రైతులకు అవగాహన కల్పించారు. రైతులకు కేంద్ర ప్రభుత్వం అందించే పథకాల గురించి కెవికె లో లభించే వివిధ రకాల విత్తనాల గురించి రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

విశాలాంధ్ర - పాములపాడు : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని మండల ప్రత్యేక అధికారి ఎంఎన్వి రాజు తెలిపారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఎంపీడీవో చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గురువారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, సర్పంచ్ భాగ్యమ్మ,ఏపీవో అలివేలు మంగమ్మ, పిఆర్జే ఈ రాఘవేంద్రప్రసాద్ పాల్గొని చెట్లు నాటారు. అనంతరం ఖమ్మం గ్రామాల మధ్యలోని రహదారిలో భవనాశ దగ్గర ఉన్న నందుల నుండి ఇసుకల వరకు రహదారి విలువైపులా చెట్లు నాటారు. ఈ కార్యక్రమంలో సాక్షరభారతి కోఆర్డినేటర్ చెన్నయ్య, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ పర్యావరణ దినోత్సవం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు పిలుపు మేరకు, డిజిపి హరీష్ కుమార్ ఆదేశాలతో జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా సూచనలతో పోలీస్ కార్యాలయ ఆవరణలో అడిషనల్ ఎస్పి అడ్మిన్ యుగంధర్ బాబు ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి రాష్ట్రవ్యాప్తంగా కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలో అడిషనల్ ఎస్పీతో పాటు రిజర్వు ఇన్స్పెక్టర్ సురేష్ బాబు, ఇతర అధికారులు, సిబ్బంది మొక్కలు నాటారు.

పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కమిషనర్ కిషోర్, తహసిల్దార్ జ్యోతి రత్నకుమారి, ఎంఈఓ శోభా వివేకవతి, ఎంపీడీవో వెంకటసుబ్బయ్య, ఎంఈఓ శోభా వివేకవతి అన్నారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కలెక్టర్ ఆదేశాల మేరకు ఓబులంపల్లె గ్రామపంచాయతీలో అవెన్యూ ప్లాంటేషన్, సచివాలయం, ఆర్.బి.కె పట్టణంలోని టిడ్కో గృహాల వద్ద మొక్కలు నాటారు. వారు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో పెరిగిపోతున్న వాతావరణ కాలుష్యాన్ని నివారించేందుకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలన్నారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు. స్పెషల్ ఆఫీసర్, ఉపాధి ఏపీవో వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

పూల మొక్కలను నాటిన పాఠకులు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం శ్రీ పింగళి సూరన స్మారక శాఖా గ్రంథాలయం నంద్యాల ప్రాంగణంలో ఇంచార్జ్ గ్రంథాలయాధికారి ఆర్ఈ శ్రీధర్, గ్రంథాలయ పాఠకులు కలిసి పూల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించడానికి, ప్రోత్సహించడానికి ప్రతి సంవత్సరం జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ విశ్రాంత ఉద్యోగి నరేంద్రనాథ్ శర్మ, పాఠకులు మల్లికార్జున, రవి, ఆదినారాయణ, వెంకటేశ్వర్లు, సురేష్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

తల్లి పేరుతో మొక్క నాటండి

విశాలాంధ్ర - చాగలమర్రి : ప్రతి వ్యక్తి తల్లి రుణం తీర్చుకోవాలని భావిస్తారని,అలా భావించే వారందరు తమ తల్లి పేరుతో ఒక మొక్క నాటి సంరక్షించాలని కర్నూలు - కడప జాతీయరహదారి ప్రాజెక్టు డైరెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. పట్టణానికి సమీపంలోని జాతీయ రహదారిపై గల టోల్‌ప్లాజా వద్ద ఆర్ఈపిఎల్ ప్రాజెక్టు హెడ్ మదన్‌మోహన్,ఆపరేషన్స్ జిఎం సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సంద్భంగా టోల్‌ప్లాజా వద్ద మొక్కలు నాటారు. హైవే ఉద్యాన అధికారి నిహారిక,టీమ్ లీడర్, ఎల్ ఎన్ మలియా సుధాకర్ ఆర్ఓఎం నరేశ్వరరెడ్డి, సేఫ్టీ మేనేజర్ ఖాధర్‌వలి, సీనియర్ మేనేజర్‌లు ,గౌరి నాయుడు,అరుణ్‌రాజ్,టోల్‌ప్లాజా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆక్సిజన్ కోసం చెట్లను పెంచండి

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల కేంద్రంలోని పలు ప్రాంతాలలో ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా శిరివెళ్ల మేజర్ పంచాయతీ ఈవో అశ్విని కుమార్ ఆధ్వర్యంలో తాసిల్దార్ పుష్పకుమారి, ఎంపీడీవో సి శివ మల్లేశ్వరప్ప, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ త్రిల్లింగేశ్వరరెడ్డి, ఈ ఓ పి ఆర్ డి శ్రీనివాసుల శర్మ, గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏపీఓ తదితర అధికారులు పలు రకాల స్వచ్ఛమైన ఆక్సిజన్ అందించే మొక్కలను నాటారు. గురువారం శిరివెళ్లలోని ఆనకట్ట సమీపంలో గల హిందూ స్మశాన వాటిక, ఎస్సీ కాలనీ సమీపంలోని స్మశాన వాటిక, మరియు షాది ఖానా పరిసరాలలో సుమారు 350 మొక్కలను నాటారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 06, జూన్ 2025

పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

విశాలాంధ్ర - ఆదోని క్రైం : ప్రజలు కలిసి మెలిసి సోదరభావంతో మెలగాలని, శాంతియుత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ , ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ తెలిపారు. గురువారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశ భవనంలో మత పెద్దలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కుల మతాలకుతీతంగా పండుగలు జరుపుకుంటూ ఆదోని ప్రజలు సోదర భావంతో మెలిగి స్ఫూర్తిగా నిలవాలన్నారు. సోషల్ మిడియాలో వచ్చే వదంతులను, పుకార్లను ఎవరూ నమ్మకూడదని, షేర్ చేసే ముందు అందరూ ఆలోచించాలన్నారు. ఏ చిన్న సమస్య అయిన పోలీసుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించు కోవాలన్నారు. ఏటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి భద్రతను పటిష్టం చేస్తామన్నారు. ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ మాట్లాడుతూ పండుగల సంధర్భంగా వదంతులు, పుకార్లను నమ్మకూడదని తెలియజేయాల్సిన భాధ్యత మత పెద్దలదేనన్నారు. ఎవైనా ఆదోనికి సంబంధించిన వదంతుల ఘటనలను సోషల్ మిడియా, వాట్సాప్ గ్రూప్ లలో విడియోలను గాని, వార్తలను గాని ఎవరైనా షేర్ చేసే ముందు, పబ్లిస్ చేసే ముందు మిడియా వారు మా నోటిసుకి తీసుకువచ్చి విచారణ చేసుకొని పబ్లిస్ చేయాలన్నారు. మనోభావాలను గౌరవించుకోవాలన్నారు. పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకుంటూ అందరూ సహకరించాల న్నారు. ఈ కార్యక్రమంలో ఆదోని డిఎస్పీ హేమలత, మున్సిపల్ కమిషనర్ కృష్ణ, తహశీల్దార్ శివరాముడు, ఆదోని పట్టణ సిఐలు పి.నల్లప్ప, కె.శ్రీరామ్, రామ లింగమయ్య, రాజశేఖర్ రెడ్డి మత పెద్దలుపాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం : సీపీఐ

విశాలాంధ్ర - ఆస్పరి : గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యలపై పార్టీ శ్రేణులు నిరంతరం పోరాటాలు కొనసాగించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక నారాయణ ప్రైమ్ స్కూల్ లో సిపిఐ మహాసభలను అట్టహాసంగా నిర్వహించారు. ముందుగా సిపిఐ కార్యాలయం నుండి బస్టాండ్ వరకు నినాదాలు చేస్తూ ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య పాల్గొని పతాక ఆవిష్కరణ చేశారు. అనంతరం సిపిఐ పట్టణ కార్యదర్శి కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగిన సభలో గిడ్డయ్య మాట్లాడుతూ దేశంలో సమ సమాజమే స్థావంగా పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం పోరాటాలు కొనసాగించిన భారత కమ్యూనిస్టు పార్టీ వంద సంవత్సరాలు పూర్తి చేసుకుందన్నారు. పీడితుల పక్షాన పోరాడుతున్న కమ్యూనిస్టులు, మేధా వులపై ఉప చట్టాలు ప్రయోగించి జైళ్లల్లో నిర్బం ధిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. భూమిలేని పేదలకు భూ పోరాటాలు నిర్వహించే లక్షలాది ఎకరాలు భూ పంపిణీ చేసిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీకే ఉంద న్నారు. ఆస్పరి పట్టణం లో అనేక సమస్యలు నెలకొని ఉన్నాయని ముఖ్యంగా త్రాగునీటి సమస్య తీవ్రంగా వేధిస్తుందన్నారు. పట్టణంలో వీధిలైట్లు, డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా మారాయని, బస్టాండ్‌లో ఉన్న ఎస్సీ కాంప్లెక్స్ గుంత వ్యర్థ పదార్థాలతో కూడుకుపోయి దుర్వా సన వెదజల్లుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం చాలా సిగ్గుచేటు అన్నారు. ఆస్పరిలో ముప్పై పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం పట్టణ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణ కార్యదర్శిగా బి.హను మంతు, సహాయ కార్యదర్శిగా కే.చంద్రశేఖర్ లతో పాటు కమిటీ సభ్యులుగా 11 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి విరుపాక్షి, సీనియర్ నాయకులు బ్రహ్మయ్య, ఉరుకుందప్ప, సిపిఐ నాయకులు గోవిందు, గోపాలు, బన్నీ, కృష్ణ, మల్లికార్జున, రంగస్వామి పాండు, పవన్, పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

ఆహార నాణ్యతపై రాజీ పడొద్దు

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : అన్న క్యాంటీన్‌లలో ఆహార నాణ్యతపై రాజీ పడొద్దని, ప్రతి రోజూ ప్రజలకు రుచికరమైన భోజనం అందించాలని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు నిర్వాహకులను ఆదేశిం చారు. గురువారం ఆయన కొండారెడ్డి బురుజు సమీ పంలోని అన్న క్యాంటీన్‌ను అకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి అన్న క్యాంటీన్‌కు ఓ నోడల్ అధికారిని నియమించామని, వారు ప్రతి రోజూ ఆహార నాణ్యత, పరిసరాల పరిశుభ్రతపై తనిఖీ చేస్తున్నారన్నారు. నాణ్యతలో రాజీ పడకుండా చర్యలు తీసుకోవాలని నోడల్ అధికారులను ఆదేశించామన్నారు.

మున్సిపల్ కార్మికుల సమ్మెకు మద్దతు

విశాలాంధ్ర - ఆదోని : మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం లో పని చేస్తున్న కార్మికులను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ కార్మికులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు మున్సిపల్ చైర్ పర్సన్ లోకేశ్వరి, యుటిఎఫ్ పట్టణ అధ్యక్షుడు సునీల్ రాజ్ కుమార్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా తమ న్యాయమైన డిమాండ్లతో నిరవధిక సమ్మెను ప్రకటించి రిలే నిరాహార దీక్షలు చేస్తున్న ఇంజనీరింగ్ విభాగం, ఎలక్ట్రికల్ విభాగం కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. రిలే నిరాహార దీక్షలో కార్మికులు శివ, అహ్మద్, పీరా, శంకర్, కేపీ చంద్ర, శ్రీనివాసులు, మూర్తి పాల్గొన్నారు.

వేసవి విజ్ఞాన శిబిరం ముగింపు వేడుకలు

విశాలాంధ్ర - నందవరం : నందవరం శాఖ గ్రంథాలయంలో లైబ్రరియన్ వై. శివరామప్రసాద్ ఆధ్వర్యంలో బహుమతుల ప్రధాన కార్యక్రమం జరిగింది. గత నెల ఏప్రిల్ 28 నుండి ఈ నెల 05 తేదీ వరకు దాదాపు 40 రోజులుగా జరిగిన వేసవి విజ్ఞాన శిబిరాలు జరిగాయి. వేసవి విజ్ఞాన శిబిరం కార్యక్రమం ఆశా వర్కర్ బి.కల్పనా, రామ్ లక్ష్మిలో 35 విద్యార్థిని విద్యార్థులకు పుస్తక పఠనము గావించి, తదుపరి ముగింపు వేడుకల్లో గ్రామ పంచాయతీ విజయ లక్ష్మి, కైసర్ ముజాహిద్, బి.మైజ్నాల్ విద్యార్థులకు సర్టిఫికెట్ల బహుకరించారు. ప్రతి ఒక్కరు ప్రతి దినం చదవడం మర్చిపోవద్దని, చదవడం వల్ల జ్ఞానం అభివృద్ధి చెందుతుందన్నారు. అనంతరం విద్యార్థులకు స్వీట్స్, పెన్సిల్ బాక్స్, రంగు పెన్ రూపాల్లో బహుమతులు అందజేశారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

విశాలాంధ్ర - దేవనకొండ: మండలపరిధిలోని వెలమకూరు గ్రామానికి చెందిన బోయ హరిబాబు (36) వెలమకూరు గ్రామంలో గత కొన్ని సంవత్సరాల నుండి ఆర్ఎంపి డాక్టర్‌గా చేసేవాడు. దీంతోపాటు కొంత పొలాన్ని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేసేవావాడు. పంటలు సరిగ్గా రాక సుమారుగా రూ.10 లక్షల రూపాయల వరకు అప్పులు అయ్యాయి. అప్పులు తీర్చలేక జీవితంపై విరక్తి చెంది చని పోవలనే ఉద్దేశంతో వెలమకూరు గ్రామ శివారులో జమ్మి చెట్టుకు ఉరివేసుకొని మృతి చెందాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టం అని పోలీసులు తెలిపారు.

పునఃశ్చరణ కార్యక్రమం ముగింపు వేడుకలు

విశాలాంధ్ర - ఆదోని రూరల్: పట్టణంలోని పాత ఓల్డ్ బ్రిడ్జి సమీపంలో ఉన్న శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి సుజాత ఆధ్వర్యంలో వేసవి సెలవులను పురస్కరించుకొని ఏప్రిల్ 28 ప్రారంభించి ఈ నెల 5తో ఘనంగా ముగింపు చేపట్టడం జరిగింది. వేసవి సెలవులను ముగింపు పునఃశ్చరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇస్వి పోలీస్ స్టేషన్ ఎస్ఐ డాక్టర్ నాయక్, శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపల్ హరికృష్ణ, నవోదయ డైరెక్టర్ హరికృష్ణ, విశ్రాంతి ప్రధానోపాధ్యాయురాలు సారమ్మ పలువురు అతిధుల మధ్యన ఘనంగా ముగింపు వేడుకలు పలికారు. వివిధ కాంపిటీషన్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు.

పదవీ బాధ్యతలు చేపట్టిన డా.సి.సురేష్ బాబు

విశాలాంధ్ర - కర్నూలుఎడ్యుకేషన్ : జిల్లా డివిఈఓగా రెగ్యులర్ పదవి బాధ్యతలు నిర్వహిస్తూ అదనపు బాధ్యతలు ఆర్ఐఓగా డాక్టర్ సి.సురేష్ బాబు గురువారం పదవి బాధ్యతలు చేపట్టారు. గతంలో ఆర్ఐఓగా గురువయ్య శెట్టి నుంచి తాత్కాలిక అదనపు బాధ్యతలు నిర్వహించాలని ఆర్ఐఓగా డాక్టర్ సి.సురేష్ బాబు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానన్నారు ఎలాంటి సమస్యలు వచ్చినా పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలలో నిబంధనలను ఉల్లంఘించి చేస్తే అలాంటి వారిపై కఠినమైన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు.

పారిశుద్ధ్యం లోపిస్తే తనిఖీదారులదే బాధ్యత

విశాలాంధ్ర - కర్నూలు సిటీ: నగరంలో ఎక్కడైనా పారిశుద్ధ్యం లోపిస్తే సంబంధిత శానిటేషన్ డివిజన్ తనిఖీదారుడిదే బాధ్యత వహించాల్సి ఉంటుందని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ అన్నారు. గురువారం ఆయన శరీన్ నగర్‌లో పారిశుద్ధ్య పనులను అకస్మిక తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు పట్టిక పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ నగరంలో పారిశుద్ధ్యంపై ఫిర్యా దులు రాకుండా సక్రమంగా నిర్వహించాలని, తనిఖీదారులు, కార్యద ర్శులు నిత్యం క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటిస్తూ ఉండాలని సూచించారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

విశాలాంధ్ర-పత్తికొండ: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని కోతి రాళ్లలో పర్యావరణ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణంలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని ప్రతి ఒక్కరు మొక్కలు నాటి, వాటి సంరక్షణ బాధ్యతలు చేపట్టి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ వెంకటేశ్వర్లు, టీడీపీ గ్రామ నాయకులు నాగేష్, మధ్యాహ్నమయ్య, శ్రీనివాసులు గౌడ్, ఆదినారాయణ, హరికృష్ణ, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటుదాం - పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : మొక్కలు నాటుదాం, పర్యావరణాన్ని పరిరక్షించుకుందామని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పిలుపునిచ్చారు. గురువారం కర్నూలు నగర శివార్లలోని గార్గేయపురం నగరవనంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా వనమహోత్సవం - 2025 కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి, అక్కడే ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, పత్తికొండ ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబు, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 1972 సంవత్సరం జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవంగా డిక్లేర్ చేసినప్పటి నుండి ప్రతి ఏడాది జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి సంవత్సరం ఒక థీమ్‌ను నిర్దేశించుకుని, ఆ థీమ్‌ను అమలు చేయడం జరుగుతోందన్నారు. ఇందులో భాగంగా ఈ ఏడాది ప్రపంచ వ్యాప్తంగా ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం అనే థీమ్‌తో పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకుం టున్నామన్నారు. ప్లాస్టిక్ ను మనం మన దినచర్యలో బాగా ఉపయోగిస్తున్నామని, నియంత్రణ లేకుండా ఎక్కువగా ఉపయోగించడం వల్ల మానవ జాతికి, పర్యావరణానికి సమస్యలు ఏర్పడతున్నాయన్నారు. కర్నూలు ఆర్డీఓ సందీప్, డిఎఫ్ఓ శ్యామల, ఫ్లయింగ్ స్క్వాడ్ డిఎఫ్ఓ రవి శంకర్, కర్నూలు మున్సిపల్ కమిషనర్ రవీంద్ర బాబు, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, మెప్మా పిడి నాగశివ లీలా, టూరిజం అధికారి విజయ, తదితరులు పాల్గొన్నారు.

రైళ్ల పునరుద్ధరణ కోసం జరిగే ఆందోళన జయప్రదం చేయండి

విశాలాంధ్ర - కర్నూలు : కరోనా సమయంలో రద్దుచేసిన ప్యాసింజర్ ఎక్స్ప్రెస్ రైలను తక్షణమే పునరుద్ధరించాలని సిపిఐ ఆధ్వర్యంలో ఈ నెల 7, 8 తేదీల్లో సంతకాల సేకరణ, 9 వ తేదీన రైల్వే స్టేషన్‌లో ఎదుట జరిగే ఆందోళన జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య గురువారం నాడు పత్రికా ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గిడ్డయ్య మాట్లాడుతూ నిరంతరం కరువు కాటకలతో బాధపడుతూ అత్యంత వెనుకబడిన రాయలసీమ జిల్లాలో పూర్వపు ఆంధ్ర ప్రదేశ్ రాజధాని అయిన కర్నూలు నుండి నేటి రాజధాని విజయవాడకు సౌకర్యంగా ఉండే విధంగా నడుస్తున్న రైళ్లను కరోనా లాక్‌డౌన్ సమయంలో రద్దు చేయడం జరిగిందన్నారు. కరోనా వైరస్ పోయి నాలుగేళ్లు గడచినా ఇంతవరకు రైల్వే శాఖ అధికారులు రైళ్లను తిరిగి ప్రారంభించక పోవడం సిగ్గుచేటు కర్నూలు జిల్లా నుండి గుంటూరుకి వలసలకు వెళ్లడానికి వలస కూలీలు, ప్రస్తుత రాజధానిలో సామాన్య మధ్యతరగతి ప్రజలు హైకోర్టు విషయమైనా, సచివాలయానికి వెళ్లాలన్న తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు రైల్వే ప్రయాణాన్ని అందుబాటులోకి తేవాలని జరిగే ఆందోళనలో సిపిఐ నాయకులు సామాన్య ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఘనంగా సీపీఐ గ్రామశాఖ మహాసభ

విశాలాంధ్ర - ఆదోని రూరల్: ఆదోని మండలం చిన్న హరివాణం గ్రామ శాఖ సీపీఐ మహాసభలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముందుగా పార్టీ పతాకాన్ని ఆ గ్రామ శాఖ పార్టీ సీనియర్ నాయకులు దండు హనుమంతు ఆవిష్కరించారు. ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అజయ్ బాబు, మండల కార్యదర్శి కల్లుబావిరాజు, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గపు కార్యదర్శి కొత్తూరు గంగన్న, ఏపీ కౌలు రైతు సంఘం నాయకులు వడ్డే సత్యనారాయణలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు భారత గడ్డపై వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఘనత కమ్యూనిస్టు పార్టీదే అన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడి ప్రజారంజక పాలన అందించాలని, లేనిపక్షంలో ప్రజల పక్షాన పోరాటాలు చేయడానికి ఎర్రజెండా ముందుండి పోరాటాలు చేస్తుం దన్నారు. పార్టీ గ్రామ శాఖ కార్యదర్శిగా వడ్డేసత్యనారాయణ, సహాయ కార్యదర్శిగా నాగేష్‌లతోపాటు మరో 9 మందిని కార్యవర్గ సభ్యులుగా సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు.

ప్రతి ఒక్కరు మొక్క నాటాలి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - నందవరం : పర్యావరణ రక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతుగా ఒక్క మొక్క నాటాలని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర రెడ్డి అన్నారు. గురువారం నాగలదిన్నె లో వివాహానికి హాజరై కొత్తజంట ఆశీర్వదించి, ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భవిష్యత్తు తరాల కోసం మన పర్యావరణాన్ని కాపాడు కోవటంలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, చెట్లను పెంచుకుంటే మనుషుల జీవన విధానంలో ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పుల్లయ్య, ఎపివో శ్రీనివాసులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

వైద్య కళాశాలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం

విశాలాంధ్ర - కర్నూలు వైద్యశాల: కర్నూలు వైద్య కళాశాలలో గురువారం మధ్యాహ్నం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కళాశాలలో మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ మరియు కర్నూల్ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.చిట్టి నరసమ్మ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పచ్చదనముతో పర్యావరణ సమతుల్యత, పర్యావరణ సమతుల్యత కాపాడటం కోసం పచ్చదనాన్ని పెంపొందించాలని, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని అందుకు విరివిరిగా మొక్కలు నాటి వాటిని సంరక్షణ చేయాలని, ప్లాస్టిక్‌కు బదులుగా పర్యావరణ హిత వస్తువులు వాడాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ సింథియాశుభ ప్రద, అసిస్టెంట్ డైరెక్టర్ అనిల్ కుమార్ రెడ్డి, అసోసియేట్ ప్రొఫెసర్‌లు డా.మాధవిలత, డా.సోమశేఖర్, డా.అరుణ, డా.రేణుక, అసిస్టెంట్స్ డా.వెంకటేశ్వర్లు, డా.అపర్ణ, డా.ప్రసన్న రాణి, పీజీ, యూజీ విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు పంపిణీ

విశాలాంధ్ర - పెద్దకడబూరు: మండల కేంద్రంలోని స్థానిక గ్రంథాలయం నందు గ్రంథాలయ అధికారిణి ఆశాజ్యోతి ఆధ్వర్యంలో సమ్మర్ ఓరియెంటేషన్ కార్యక్రమంలో నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విజేతలకు గురువారం బహుమతులు అందజేశారు. ఏప్రిల్ 28 నుంచి జూన్ 6వ తేదీ వరకు నిర్వహించిన సమ్మర్ ఓరియెంటేషన్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు చిత్రలేఖనం, కథలు, పాటలు, డ్యాన్స్ పోటీలు నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన విజేతలైన పిల్లలకు బహుమతులు అందజేశారు. అనంతరం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోసిగి శివన్న, పాఠకులు, పిల్లలు పాల్గొన్నారు.

సబ్సిడీతో నాణ్యమైన విత్తనాలు అందించాలి : ఏపీ రైతు సంఘం

విశాలాంధ్ర - కర్నూలు : రాష్ట్ర ప్రభుత్వం రైతులందరికీ 90 శాతం సబ్సిడీతో నాణ్యమైన విత్తనాలను యుద్ధ ప్రాతిపదికన అందించాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.జగన్నాథం, జిల్లా కార్యదర్శి పంపన్న గౌడ్ పత్రిక ప్రకటనలో డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి సంవత్సరం కాలం పూర్తి అయిన రైతుల గురించి రైతుల అభివృద్ధి గురించి ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ఈ సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా విస్తారం గా వర్షాలు కురుస్తున్న విత్తనాలు వేసేందుకు రైతులకు నాణ్యమైన విత్తనాలు లేక తీవ్ర ఆందోళన చెందుతున్నారని వారు పేర్కొన్నారు. జూన్ నెల వచ్చినప్పటికీ ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ విత్తనాల సేకరణ చర్యలు జరగలేదన్నారు. ప్రైవేట్ వ్యక్తులు నాసిరకం విత్తనాలను తక్కువ ధరలకు విక్రయిస్తూ రైతులను మోసం చేస్తున్నారని దీని ద్వారా ఒక సంవత్సరం పంటలు రాక రైతులు నష్టపోవడమే కాకుండా ఆహార కొరత ఏర్పడే ప్రమాదం ఉంద న్నారు. రాష్ట్ర ప్రభుత్వం నాసిరకమైన విత్తనాలను అరికట్టడమే కాకుండా రైతులు పంటలు పండాలంటే రాష్ట్ర ప్రభుత్వమే మెరుగైన విత్తనాలు 90శాతం సబ్సిడీతో అందించాలన్నారు. రాష్ట్రం ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం రైతు భరోసా కింద 20 వేల రూపాయలు వెంటనే రైతు ఖాతాలో జమ చేయాలన్నారు. నాణ్యమైన సబ్సిడీ విత్తనాలు అందించడంతోపాటు, పంట సాగుకు అవసరమైన ఆర్థిక సహాయం బ్యాంకుల నుండి రుణాల రూపంలో ఇప్పించాలని డిమాండ్ చేస్తూ జూన్ 9వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో ఆందోళనలను జయప్రదం చేయాలని కోరారు.

మొక్కలు పెంచుదాం.. పర్యావరణాన్ని కాపాడుకుందాం : ఎస్ మునెప్ప

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : మొక్కలు పెంచుదాం పర్యావరణాన్ని కాపాడుకుందాం అని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మునెప్ప పిలుపునిచ్చారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా సీఆర్ భవన్ ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మునెప్ప మాట్లాడుతూ ప్రపంచంలో విపరీతంగా జనాభా పెరగడం జనాభా అవసరాలకు కనుగుణంగా వాహనాలు విపరీతంగా పెరగడం వల్ల వాటి నుంచి వచ్చే కాలుష్యం అనేక పర్యావరణ సమస్యలు ఎదురవుతు న్నాయన్నారు. కొంతమంది బడా

కార్పొరేట్ వ్యక్తులు ఆదాయమే లక్ష్యంగా అడవులను విచ్చలవిడిగా నరికి వేస్తూ మానవ జీవనం మనుగడకే హాని కలిగిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అడవులను కాపాడవలసిన పాలకులు కార్పొరేట్ వ్యక్తులకి కొమ్ముకాస్తూ అడవులలో దొరికే విలువైన ఖనిజాలను అమ్ముకొని సొమ్ము చేసుకోవాలని దురాశతో విచ్చలవిడిగా అడవుల నరికి వేసేందుకు అడవులకు కాపలాగా ఉండే ఆదివాసులను నక్సల్స్ పేరుతో ఎన్‌కౌంటర్ చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సీపీఐ నగర సహాయ కార్యదర్శులు జి.చంద్రశేఖర్, సి.మహేష్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు, ఏపీ మహిళా సమాఖ్య నగర అధ్యక్ష కార్యదర్శులు నాగేంద్రమ్మ, భారతి, నాయకులు కుమార్, కాశీం రాముడు, రుగ్మన్ పాల్గొన్నారు.

క్రికెట్ బెట్టింగ్ జోలికి వెళ్లొద్దు : సీఐ

విశాలాంధ్ర - కోడుమూరు: క్రికెట్ బెట్టింగ్ జోలికి వెళ్ళొద్దని, ఆన్లైన్ క్రికెట్ మ్యాచ్ లో రెండు బాల్స్‌కు టైం తేడా ఉంటుందని,అటువంటి బెట్టింగ్ మాయలో పడి ముఖ్యంగా యువకులు మోసపోరాదని ఇంచార్జీ సీఐ మన్సరుద్దీన్ అన్నారు. ఈ నెల 3వ తేదీ 2025 ఐపీఎల్ మ్యాచ్ లో భాగంగా బెంగళూరు రాయల్ ఛాలెంజర్స్, పంజాబ్ కింగ్స్ జట్ల మధ్య జరిగిన క్రికెట్ మ్యాచ్ సందర్భంగా సెల్ఫోన్లో లైవ్ టెలికాస్ట్ చూస్తూ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని అరెస్టు చేసినట్లు ఆయన వెల్లడించారు. గురువారం పట్టణంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో కోడుమూరు ఎస్సై బి.ఎర్రిస్వామితో కలిసి క్రికెట్ బెట్టింగ్ ముద్దాయిలను అరెస్టు చూపుతూ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మనసూరుద్దీన్ మాట్లాడుతూ ఈనెల 3న పట్టణంలోని స్థానిక రామచంద్ర టాకీస్ వెనుక భాగాన కొందరు యువకులు ఐపీఎల్ క్రికెట్లో భాగంగా బెంగళూరు రాయల్ చాలెంజర్స్, పంజాబ్ కింగ్స్ జట్ల మధ్య క్రికెట్ మ్యాచ్ సందర్భంగా సెల్ఫోన్లో టీవీ చానల్స్ లైవ్ టెలికాస్ట్ అవుతుండగా బెట్టింగ్ నిర్వహణకు పాల్పడుతున్నట్లు ఎస్ఐ ఎర్రిస్వామికి వచ్చిన సమాచారం మేరకు తన సిబ్బందితో ఘటన స్థలానికి వెళ్లి దాడి చేసి నలుగురు వ్యక్తులను పట్టుకున్నట్లు వివరించారు. వారి వద్ద నుంచి నాలుగు సెల్ ఫోన్లు, రూ.3,40,000లు నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన చెప్పారు. క్రికెట్ బెట్టింగ్ ఆడుతూ పట్టుబడిన గుజరాతి వినోద్ కుమార్, మాది గుండు వేణుగోపాల్, హెరూసూరు సోమశేఖర్, పలవారి భాస్కర్ రెడ్డి అనే నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆన్లైన్ క్రికెట్ మ్యాచులు పూర్తిగా మోసపూరితమైనవని, యువకులు బెట్టింగ్ జోలికి వెళ్ళవద్దని ఆయన సూచించారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శంకర్ నాయక్,హెడ్ కానిస్టేబుల్ ఎన్ మద్దేశ్వర్,మహబూబ్ బాషా, మురారి, పోలీస్ సిబ్బంది జగదీష్, విజయకుమార్, భాస్కర్, ఓంకార్, హోంగార్డు సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతులను పారదర్శకంగా జరపాలి : ఎస్టీయూ

విశాలాంధ్ర - కర్నూలు : ఉమ్మడి కర్నూలు జిల్లాలో చేపట్టబోయే పిఎస్ హెచ్ఎం పదోన్నతులకు తయారుచేసిన సీనియార్టీ జాబితాలో తప్పులను సవరించి పదోన్నతులను మాన్యువల్ పద్ధతిలో చేపట్టాలని ఎస్టియు కర్నూల్ జిల్లా అధ్యక్షుడు ఎస్ గోకారి సీనియర్ నాయకులు జి.వీర చంద్ర యాదవ్, యం సుంకన్న, హెూలగుంద ఎస్టియు నాయకులు తదితరులు కలిసి జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.శ్యామూల్ పాల్‌కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిఎస్ హెచ్ఎం పదోన్నతుల కొరకు తయారుచేసిన సీనియార్టీ జాబితాలో కార్పొరేషన్ నుండి మున్సిపాలిటీకి బదిలీ అయిన వారి విషయంలో, రోస్టర్ పాయింట్లు విషయంలో తప్పులున్నాయని వాటిని సరి చేసిన తరువాతే పదోన్నతులను పారదర్శకంగా మాన్యువల్ పద్ధతిలో చేపట్టాలన్నారు.

పెద్దల నుండి సంక్రమించిన ఆస్తి అన్నపూర్ణ సూపర్ మార్కెట్

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : తమ పెద్దలనుండి సంక్రమించిన ఆస్తి ఏదైనా ఉందంటే అది ఒక అన్నపూర్ణ సూపర్ మార్కెట్ అని, కస్టమర్ల నమ్మకాన్ని వమ్ము చేయకుండా నాటి నుండి నేటి వరకు సంస్థను ముందుకు తీసుకెళుతున్నామని నిర్వాహకులు కట్ట సూర్య తేజ తెలిపారు. గురువారం స్థానిక సీతారాం నగర్ లోని అన్నపూర్ణ సూపర్ మార్కెట్ మరో కొత్త శాఖను కుటుంబ సభ్యులు ప్రారంభించారు. అనంతరం నిర్వాహకులు సూర్య తేజ మాట్లాడుతూ మా పెద్దలు కట్ట తిప్పయ్య 1940 సంవత్సరంలో స్థాపించిన అన్నపూర్ణ సూపర్ మార్కెట్ వాటి నుండి దినదిన అభివృద్ధి చెందుతూ కస్టమర్ల ఆదరాభిమానాలతోనే ఈ స్థాయికి ఎదిగామని తెలపడానికి తమకేంతో గర్వంగా ఉందన్నారు.తమ రెండో తరం అయినటువంటి వెంకటరత్నయ్య, వెంకట క్రిష్ణయ్య, వెంకట జయ రామయ్య, వెంకటేశ్వర్లు వారసత్వాన్ని పునికి పుచ్చుకొని అంతే స్థాయిలో వ్యాపారంలో రాణించడం జరిగిందని వివరించారు.వారి నుండి తాను వారసత్వంగా అన్నపూర్ణ సూపర్ మార్కెట్ బాధ్యతలు తీసుకున్నానని చెప్పారు. కాలానుగుణ మార్పులకు అనుగుణంగా కస్టమర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదన్న సదుద్దేశంతోనే వాట్సాప్, ఆన్లైన్ బుకింగ్ చేసుకున్నవారికి ఇంటి వద్దకే సరుకులు అందజేయడం తమ ప్రత్యేకత అని అన్నారు.రూ. 1,000 వరకు ఆర్డర్ ఇచ్చిన వారికి ఇంటి వద్దకే సరుకులు పంపిణీ చేసేందుకు శ్రీకారం చుట్టినట్లు వివరించారు. 6302501428 వాట్సాప్ నెంబర్‌కు సరుకులు కావలసినవారు ఆర్డర్స్ ఇవ్వాలని సూర్యతేజ కోరారు.

రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి లక్ష్యం

విశాలాంధ్ర - క్రిష్ణగిరి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి ధ్యేయంగా లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు పనిచేస్తున్నాడని పత్తికొండ మార్కెట్ యార్డ్ చైర్మన్ నబిసాహెబ్ అన్నారు. గురువారం తన స్వగృహంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించిన ఆయన మాట్లాడుతూ రాయలసీమ అభివృద్ధి చెందాలని టీడీపీ ప్రభుత్వం హాయంలో అమరావతి నుండి అనంత పురం వరకు ఫోర్ వే రోడ్ లైన్ మంజూరు చేయించారన్నారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే కేంద్రానికి లేఖరాసి రద్దు చేయించిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అన్నారు. హంద్రీనీవా కాలువను రాయలసీమకు తెచ్చింది టిడిపి ప్రభుత్వం కాదా అన్నారు. అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక బురద చల్లడం తగదన్నారు. పత్తికొండ నియోజకవర్గంలో అధికారం లోకి వచ్చిన వెంటనే పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాం బాబు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ప్రతి గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువలు వేసిన ఘనత టీడీపీకి ఉందన్నారు. పత్తికొండలో టమోటా రైతులకు గిట్టు గిట్టుబాటు ధర వస్తుందని జ్యూస్ ఫ్యాక్టరీ నిర్మాణం కొరకు రూ.12 కోట్లుతో కేఈ శ్యాంబాబు మంజూరు చేయించారన్నారు. మాజీ ఎమ్మెల్యే పత్తికొండలో ఏర్పాటు చేసిన వెన్నుపోటు దినోత్సవం కార్యక్రమానికి స్పందన కరువైందని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు మర్రి శ్రీరాములు ,మండల కార్యదర్శి గురు స్వామి తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమల ఏర్పాటుతో ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయి

విశాలాంధ్ర - ఓర్వకల్లు: మండలంలో పరిశ్రమల ఏర్పాటుతో యువతకు ఉపాధి అవకాశాలతో పాటు మండలం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఏపీఐఐసీఎంఎస్ఎంఈ ఇండస్ట్రియల్ పార్క్ నందు ప్రైమో పాలి ప్యాక్ ఇండస్ట్రీ ని గురువారం ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రూప్ సభ్యులు మాట్లాడుతూ మల్టీకలర్ ప్రింటింగ్ ఫ్లెక్సిబుల్ ప్రాక్టీసింగ్ ఇండస్ట్రీ ద్వారా 50 నుంచి 100 మంది దాకా ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగు తుందని 5.18 ఎకరాల విస్తీర్ణంలో 6.5 కోట్లతో సంస్థను

ఏర్పాటు చేయడం జరిగిందని సంవత్సరానికి 15 నుంచి 20 కోట్ల టర్న్ అవర్ ఉంటుందని తెలిపారు. అనంతరం పూడిచెర్లలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం జిల్లా నేటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచి పర్యావరణాన్ని కాపాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, ఏపీవో మద్దేశ్వరమ్మ, టిడిపి నాయకులు, బ్రాహ్మణ పల్లె నాగిరెడ్డి, గోవిందరెడ్డి, గుట్టపాడు సర్పంచ్ మోహన్ రెడ్డి, సూర రాజన్న,శివుడు ఉపాధి హామీ సిబ్బంది, నీటి యాజమాన్య సంస్థ సిబ్బంది, ప్రైమో పాలీ ప్యాక్ ఇండస్ట్రీ యాజమాన్యం, పంచాయతీ కార్యదర్శి, పలువురు పాల్గొన్నారు

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, శుక్రవారం 06, జూన్ 2025

పక్కా కొలతలతో ఆస్తి పన్ను మదింపు

విశాలాంధ్ర - కర్నూలు సిటీ: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్మాణాలకు అనుగుణంగా ఆస్తి పన్ను మదింపునకు ఇంటింటి సర్వే చేపట్టి పక్కా కొలతలను తీస్తున్నామని నగరపాలక అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ అన్నారు. మంగళవారం ఆయన కొండారెడ్డి సమీపంలోని వెంకట చలపతి షాపింగ్ కాంప్లెక్స్ వద్ద ఆస్తి పన్ను మదింపు సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ఇబ్బడిముబ్బడిగా కట్టడాలు ఉన్నాయని, నిర్మాణ విస్తీర్ణం తక్కువగా చూపించి పన్ను చెల్లించడం, పట్టణ ప్రణాళిక విభాగంలో అనుమతి లేకుండా నిర్మాణాలు ఉండటం వంటి లోపాలను సరి చేసి పన్ను మదింపు చేయడం జరుగుతుందన్నారు. ఈ నెల 15 లోపు ప్రక్షాళన చేసి, దాదాపు రూ.15 కోట్ల ఆదాయం నగరపాలకకు సమకూరుస్తామన్నారు. అదేవిధంగా ప్రతి వాణిజ్య షాపు వద్ద రెండు చెత్తకుండీలు తప్పనిసరిగా ఉండాలని, లేనిచో సంబంధిత షాపు ట్రేడ్ లైసెన్స్ రద్దు చేస్తామని అదనపు కమిషనర్ హెచ్చరించారు. కార్యక్రమంలో ఆర్ఐలు రాజు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

భవిష్యత్ తరాల కోసం పర్యావరణాన్ని కాపాడదాం : జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని పూర్తిగా తగ్గించి పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పిలుపు ఇచ్చారు. గురువారం ఉదయం సునయన ఆడిటోరియంలో కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ పర్యావరణ దినోత్సవ సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రకృతిని కాపాడుకోవలసిన అవసరం ఉందని తెలిపారు. కాలుష్యాన్ని నివారించడం, పర్యావరణ సమతుల్యతను నిర్వహించడం లక్ష్యాలుగా పర్యావరణ దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. 1972వ సంవత్సరంలో యునైటెడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీ తీర్మానం ప్రకారం గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవంగా ప్రకటించడం జరిగిందన్నారు.. పర్యావరణ పరిరక్షణ లో భాగంగా ప్రతి సంవత్సరం ఒక థీమ్‌ను నిర్దేశించుకుని, ఆ థీమ్ ను అమలు చేయడం జరుగుతోందన్నారు. ఇందులో భాగంగా ఈ ఏడాది "ప్రపంచ వ్యాప్తంగా ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం అనే థీమ్‌తో పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్లాస్టిక్‌ను పూర్తిగా నిర్మూలించాలన్న లక్ష్యంతో కృషి జరుగుతోందని, ఇందులో మనమందరం భాగస్వాములు కావాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్లాస్టిక్ కాలుష్యం వల్ల పర్యావరణ పై తీవ్ర ప్రభావాన్ని చూపుతోందని, అందువల్ల ప్లాస్టిక్‌ని తమ జీవన శైలి నుండి నిషేధించుకోవడం చాలా అవసరమని తెలిపారు. ప్రపంచంలోనే అత్యధికంగా భారతదేశంలో ప్లాస్టిక్ వాడకం జరుగుతోందని, 1/5 వంతు ప్లాస్టిక్ వస్తువులను దాదాపు 9.5 మిలియన్ టన్నుల ప్లాస్టిక్ వస్తువులు ఉంటున్నాయని తెలిపారు. దీనిని నివారించే చర్యలు మనం కూడా చేపట్టాలని కోరారు. సముద్రం లో వేల కోట్ల మిలియన్ టన్నుల్లో ప్లాస్టిక్ చేరిపోయిందని, అలాగే భూమి పొరల్లో చేరిపోయిందని, అందువల్ల నీటి కాలుష్యంతో పాటు భూగర్భ జలాలు కూడా తగ్గిపోతున్నాయన్నారు. సముద్రం, భూమి కాకుండా చివరకు మన శరీరంలో కూడా ప్లాస్టిక్ చేరిపోయి వివిధ రకాల క్యాన్సర్ వ్యాధులు రావడానికి కారణం అవుతోందన్నారు. ఇది ఇలాగే కొనసాగిస్తే సహజ వనరులు పూర్తిగా దెబ్బ తినే అవకాశం ఉందని కలెక్టర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మనం మేల్కొనవలసిన అవసరం ఉందన్నారు. కర్నూలు మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎస్ ఈ శంకర్ నాయక్‌లు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కొరకు జిల్లా యంత్రాంగం గత వారం రోజులు నుండి అనేక కార్యక్రమాలు చేపడుతూ ప్రజలకు పూర్తి అవగాహన కల్పించే చర్యలు చేపట్టామని తెలియజేశారు. పర్యావరణానికి నష్టం కలిగించే వస్తువులతో, స్లోగన్లతో విద్యార్థులు అనేక వేషధారణ లతో అవగాహన కల్పించారు. పర్యావరణం పరిరక్షణ చేయాలన్న సందేశంతో కళాజాతల ద్వారా, పాటలు, నృత్యాల ద్వారా చైతన్యం కలిగించారు. సమావేశంలో కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, ఎస్ఈ పిసిబి శంకర్ నాయక్, పిసిబి ఈ ఈ శంకర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, డిఆర్‌డిఏ పిడి రమణారెడ్డి, ఫ్యాక్టరీల ఇన్స్పెక్టర్ నారాయణ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి రంగమ్మ, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు, పారిశ్రామిక సంస్థలు, ఎన్ సి సి సభ్యులు పాల్గొన్నారు. అంతకు ముందు పర్యావరణ శాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ నుండి కలెక్టరేట్ కార్యాలయం వరకు నిర్వహించిన ర్యాలీని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య ప్రారంభించి, ర్యాలీలో పాల్గొన్నారు.. పర్యావరణ పరిరక్షణ కు అందరూ కృషిచేయాలని జేసీ ఈ సందర్భంగా పిలుపు ఇచ్చారు.

వొకేషనల్ కళాశాలలో పర్యావరణ దినోత్సవం వేడుకలు

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్ : స్థానిక బి.క్యాంప్ ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాలలో గురువారం నాడు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.నాగస్వామి నాయక్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకుని కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సెట్కూర్ సీ.ఈ.ఓ. డాక్టర్ కె.వేణు గోపాల్ ప్రసంగిస్తూ ప్లాస్టిక్ నిషేధం, 0.25 మైక్రానుల కన్న తక్కువ గల ప్లాస్టిక్ ను నిషేధించాలని లేకపోతే దానివలన పర్యావరణం కాలుష్యం ఏర్పడుతుందని అన్నారు. రెడ్యూస్, రీయూస్ మరియు రీసైకిల్ అనే సూత్రాన్ని వాడి ప్లాస్టిక్‌ను తరిమికొట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్స్ మల్లికార్జున, సోమేష్, జబీన్ అక్తర్, పార్థసారథి పటేల్, సుజాత, జెస్సింత పాల్గొన్నారు.

విశాలాంధ్ర - కర్నూలు వైద్యశాల: గురువారం ఉదయం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సమావేశానికి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ పి శాంతి కళ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించడానికి తమవంతుగా సహకరించాలన్నారు. అసంక్రమిత వ్యాధుల కార్యనిర్వహణ అధికారి డాక్టర్ మహేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణానికి ముప్పు వాటిల్లడమే కాకుండా మానవాళికి కూడా ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశముందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పరిపాలన అధికారి శ్రీమతి అరుణ, డిపిఎమ్ఓ డాక్టర్ ఉమా,డెమో శ్రీనివాసులు శెట్టి, ఎస్ ఓ హేమ సుందరం, డిపిఓ విజయరాజు,డిప్యూటీ డెమో చంద్రసేకర్ రెడ్డి, ఆరోగ్య విద్యా బోధకురాలు పద్మావతి, డిస్ట్రిక్ట్ ఫ్లోరోసిస్ కన్సల్టెంట్ డాక్టర్ సుధాకర్, ఎన్‌సిడి కన్సల్టెంట్ అరుణ, ఆర్ కేఎస్‌కే మల్లికార్జున, ప్రోజెక్టనిస్ట్ ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా అభయ ఆంజనేయుడి ఏకశిలా విగ్రహ ప్రతిష్ట

విశాలాంధ్ర - మిడుతూరు : స్థానిక శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం పక్కన అభయ ఆంజనేయ స్వామి 40 అడుగుల ఏకశిలా విగ్రహ ప్రతిష్ట, శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ధ్వజస్తంభ ప్రతిష్టా వేడుకలు గురువారం వేద పండితులు, శ్రీరామ దత్త ఆశ్రమ వ్యవస్థాపకులు జూలకంటి మల్లికార్జునరావు ఆధ్వర్యంలో వేదమంత్రో చ్చరణ మధ్య శాస్త్రోక్తంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ ప్రతిష్టా వేడుకలలో భాగంగా మూడు రోజుల నుంచి హెూమాలు, యాగాలు తదితర పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అదేవిధంగా సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా కోలన్న, భజన కార్యక్రమాలు అంగరంగ వైభవంగా సాగాయి. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అభయ ఆంజనేయ స్వామి ప్రతిష్టా కార్యక్రమంలో నంద్యాల టిడిపి పార్లమెంట్ ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయ సూర్య పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కాతా రామచంద్రారెడ్డి, టిడిపి మండల కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి, నందికొట్కూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు భూమా కృష్ణమోహన్, భక్తులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి ప్రకృతిని ప్రేరేపిద్దాం

విశాలాంధ్ర - ఆదోని రూరల్: ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని కపటి గ్రామంలో ఎన్డీఏ కూటమి నాయకులు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి ప్రకృతి ప్రేరేపిద్దామని బిజెపి సాదాపురం మండల అధ్యక్షుడు ఉషరాజు పిలుపునిచ్చారు. టిడిపి గ్రామఅధ్యక్షులు నాయక్ శివ కుమార్ గ్రామ మాజీ సర్పంచ్ బిజెపి ఎస్సీ మోర్చ మండల అధ్యక్షులు రాజు, టీడీపీ సీనియర్ నాయకులు బాల స్వామి, గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ రాజు బాబు,అనుమేష్, ఈరన్న, బిజెపి నాయకులు రామాంజనేయులు, వడ్డే నవరాజ్, ఈడిగ గోపాల్ నాయక్, రవి పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ గిరి క్షేత్రంలో విగ్రహాల ప్రతిష్టాపన

విశాలాంధ్ర - ఆస్పరి : మండల పరిధిలోనే బిణిగేరి గ్రామంలో కొలిచేవారికి కొంగుబంగారంగా విరాజుల్లుతున్న శ్రీగిరి క్షేత్రంలోనే పంచలింగేశ్వర స్వామి ఆలయంలో నూతన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం గురువారం అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ నిర్వాహకులు శ్రీనివాసులు నాయన ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు వేద పండితులు దత్తాత్రేయ శాస్త్రి, రాజ స్వామి, అనిల్ స్వామి, సంతోష్ స్వామి, బాలాజీ స్వామి, అనంతశర్మ, తొగర్చేడు సిద్దరామయ్య ల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, కలశంతో శోభాయాత్ర నిర్వహించి శ్రీ రత్నగర్భ గణపతి, శ్రీ కామేశ్వరి దేవి, పులి వాహనము, నందీశ్వరుడు, శనగల బసవన్న, దేవతమూర్తుల విగ్రహ ప్రతిష్టాపనను శాస్త్రోక్తంగా ప్రతిష్టించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు నాయన భక్తులకు ఉద్దేశించి మాట్లాడారు. ప్రస్తుత కంప్యూటర్ యుగంలో ప్రతీ ఒక్కరు ఏదో ఒక రకంగా ఒత్తిడికి గురవుతున్నారని, దైవ చింతన అలవర్చుకోవాలని సూచించారు. దైవ చింతన వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. మానవ జన్మతో ప్రతి ఒక్కరూ ముక్తి చెందాలన్నారు. గ్రామంలోని పెద్దల సహకారంతో విరాళాలు సేకరించి విగ్రహాల ప్రతిష్టాపన జరిపినట్లు గ్రామ పెద్దలు తెలియజేశారు. విరాళాలు అందజేసిన భక్తులకు చాలువ పూలమాలలతో సత్కరించారు. వచ్చేసిన భక్తులకు అన్నదానం చేశారు.

చెట్లను నాటి సంరక్షించడం అందరి బాధ్యత

విశాలాంధ్ర - పెద్దకడబూరు: చెట్లను నాటి వాటిని సంరక్షించడం అందరి బాధ్యతగా గుర్తించుకో వాలని మాజీ ఎంపిపి నరవ శశిరేఖ, ఎంపీడీఓ ప్రభావతి దేవి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక కస్తూర్బా గాంధీ గురుకుల విద్యాలయంలో ప్రపంచ పర్యా వరణ దినోత్సవం సందర్భంగా ఉపాధి హామీ పథకం కింద చెట్లు నాటారు. డాక్టర్ ఉమా మహేశ్వరి, ఈఓఆర్డి జయరాముడు, ఏపీఓ చంద్ర శేఖర్, ఎపీఎం శ్రీనివాసులు, ఈసి ఖాదర్ బాష, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర - దేవనకొండ: ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని కప్పట్రాళ్ల గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో చెట్ల నాటింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ కప్పట్రాళ్ల మల్లికార్జున ముఖ్య అతిథిగా హాజరై, పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు మేల్కొలుపు ఇచ్చారు. ఫీల్డ్ అసిస్టెంట్ మల్లికార్జున చిన్నప్ప, గిడ్డయ్య, లింగన్న స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-చిప్పగిరి: మొక్కలు నాటుదాం కాలుష్యాన్ని తరిమేద్దామనే నినాదంతో గ్రామీణ ప్రాంతాల ప్రజలకు పర్యావరణంపై ఆలూరు బ్రాంచ్ కెనాల్ సాగు నీటి సంఘం అధ్యక్షులు నగర డోన కిష్టప్ప అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని నగర డోన గ్రామమునందు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీల సమక్షంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉపాధి హామీ ఎపిఓ జుబేర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరు సామాజిక బాధ్యతగా తీసుకోవాలి

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: కాంకర్ కళాశాలల ఆధ్వర్యంలో గురువారం నాడు ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని పట్టణంలోని రైల్వే స్టేషన్ ఆవరణంలో రైల్వే హెల్త్ ఇన్స్పెక్టర్ రామాంజనేయులు,రైల్వే కమర్షియల్ ఇన్స్పెక్టర్ మున్నాజి ఆధ్వర్యంలో మొక్కలు నాటి ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. అనంతరం రెవెన్యూ కాలనీలోని మున్సిపల్ పార్కు నందు మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా కాంకర్ కళాశాలల చైర్మన్ కొంకతి వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులు రైల్వే ఎలక్ట్రికల్ ఎస్ ఎస్ ఈ పప్పు కుమార్, ఎస్ఎస్ఈ నాగరాజు ఆర్పిఎఫ్ సిబ్బంది, హెల్త్ యూనిట్ సిబ్బంది, స్టేషన్, కాలనీ కాంట్రాక్ట్ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడుకుందాం

విశాలాంధ్ర - సి.బెళగల్ : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి మన పర్యావరణాన్ని మనమే కాపాడుకోవాలని సి.బెళగల్ ఎంపీడీవో రాణెమ్మ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాయకులు, అధికారులతో కలిసి ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా వన మహోత్స వంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మన భవిష్యత్తు తరాల కొరకు మన పర్యావరణాన్ని కాపాడు కోవటంలో ప్రతి ఒక్కరూ ఒకరికొకరు తోడ్పడునందించుకొని ప్రాణ వాయువు శాతాన్ని పెంచేందుకు అలాగే వర్షాలు పడేందుకు మనం అందరం చెట్లను పెంచుకుంటే మనుషుల జీవన విధానంలో ఎంతగానో ఉపయోగపడతావన్నారు. ఎంపీడీవో తో పాటు ఏపీఓ రామన్న, పంచాయతీ కార్యదర్శి సునీల్ రాణి, నాయకులు ధనుంజయ, ఎంపీటీసీ వీరన్న గౌడ్, భీమన్న, జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ గోవిందు పాల్గొన్నారు.

పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : ప్రజలు పరస్పరం ప్రేమ, సోదరభావంతో పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలనీ, మత సామరస్యానికి, శాంతి భద్రతలకు నిలయమైన నంద్యాలలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని టిడిపి రాష్ట్ర నాయకులు ఎన్ఎండి ఫయాజ్, జిల్లా మైనారిటీల సంక్షేమ శాఖ అధికారిణి సబిహా పర్వీన్ లు పేర్కొన్నారు. నంద్యాల పట్టణంలోని స్థానిక ఎన్టీఆర్ ఫంక్షన్ హాల్ నందు నంద్యాల కోఆర్డినేషన్ కమిటి సమావేశం ఉమ్మడి కర్నూలు జిల్లా మైనారిటీల సంక్షేమ శాఖ అధికారిణి శ్రీమతి సబిహా పర్వీన్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు ఎన్ఎండి ఫయాజ్ హాజరై మాట్లాడుతూ మతసామరస్యానికి, శాంతి భద్రతలకు నిలయంగా ఉంటూ, ప్రశాంతమైన వాతావరణంతో వ్యాపార రంగంలో రాష్ట్రంలోనే దూసుకుపోతున్న ముఖ్య పట్టణం మన నంద్యాల అని, అలాంటి నంద్యాల ప్రజలు తమ పండుగలను ప్రశాంత వాతావరణంలో పరస్పరం ప్రేమ సోదరభావంతో ఒకరికొకరు సహకరించుకుంటూ జరుపుకోవాలని తెలిపారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి మైనారిటీ యువతలో స్వయం ఉపాధిని పెంపొందించేందుకు కోట్లాది రూపాయలను వెచ్చించి సబ్సిడీ రుణాలను అందజేయడం జరుగుతుందనీ, కావున స్వయం ఉపాధితో ముందుకు సాగాలనుకున్న ప్రతి మైనారిటీ సోదరుడు ఈ సబ్సిడీ రుణాలను ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఇమాముల సంఘం అధ్యక్షులు మౌలానా అంజద్ భాషా సిద్ధికి, జిల్లా వక్ఫ్ బోర్డు ఆఫీసర్ ఇమ్రాన్, మజ్జిద్ ఇమాములు, ముస్లిం, హిందూ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

జగన్ సొంత చెల్లికి బాబాయికి వెన్నుపోటు నిజం కాదా

విశాలాంధ్ర - బనగానపల్లె : జగన్ సొంత చెల్లికి బాబాయ్‌కి వెన్నుపోటు పొడవడం నిజం కాదా అని జిల్లా వాణిజ్య విభాగ చైర్మన్ టంగుటూరి సీనయ్య ప్రశ్నించారు. నాలుగో తేదీన బుధవారం నాడు వైసిపి పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా వెన్నుపోటు దినోత్సవం జరపడం గురించి స్థానిక టిడిపి కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కౌంటర్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా వాణిజ్య విభాగ చైర్మన్ టంగుటూరి సీనయ్య, బనగానపల్లె మార్కెట్ యార్డు చైర్మన్ కాట్రేడ్డి మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ వైసిపి అధినేత జగన్ రెడ్డి పేదలకు ఆకలి తీర్చి అన్న క్యాంటీన్ తీసివేయడం, పేదలకు 200 యూనిట్లు ఉచితంగా ఇస్తానని సంవత్సరానికి మూడుసార్లు కరెంటు బిల్లులు పెంచడం, దళితురుడైన డాక్టర్ సుధాకర్ నడిరోడ్డుపై హింసించి చంపడం, పింఛన్ 3000 చేస్తామని ఏడాదికి 250 పెంచడం, యువతకు జాబు క్యాలెండర్ విడుదల చేస్తానని మోసం చేయడం, మహిళల కు సంపూర్ణ మద్యపానం చెప్పి నాసిరక మద్యం అమ్మడం, అమరావతి రాజధానికి భూములు ఇచ్చిన రైతులను అరెస్టు చేయడం మొదలైన వాటిని చేసిన జగన్ రెడ్డి వెన్నుపోటు గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. ఈ కార్యక్రమంలో బనగానపల్లె మార్కెట్ యార్డు చైర్మన్ కాట్రేడ్డి మల్లికార్జున రెడ్డి, మిట్టపల్లె సర్పంచ్ తులసి రెడ్డి, బనగానపల్లె పట్టణ ఉపసర్పంచ్ బురానుద్దీన్, పట్టణ అధ్యక్షుడు కాసింబాబు, ముస్లిం మైనార్టీ నియోజవర్గ అధ్యక్షుడు రాయలసీమ సలాం, వార్డు మెంబర్ అత్తర్ కలం తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

విశాలాంధ్ర - జూపాడు బంగ్లా : పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించాలని డ్వామా పీడీ రామసుబ్బయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా డ్వామా పిడి రామసుబ్బయ్య మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. తహశీల్దార్ చంద్రశేఖర్ నాయక్, ఎంపీడీవో గోపికృష్ణ, ఎంపీపీ సువర్ణమ్మ, పిఆర్ఏఈ బషీర్, ఏపీవో రేష్మ పాల్గొన్నారు.

విశాలాంధ్ర - రుద్రవరం: మొక్కల పెంపకం తోనే వాతావరణ సమతుల్యతను కాపాడుకో వచ్చని రేంజర్ శ్రీపతి నాయుడు తెలిపారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నంద్యాల డిప్యూటీ డైరెక్టర్ అనురాగ్ మీనా ఆదేశాల మేరకు సబ్ డి ఎఫ్ ఓ శ్రీనివాసుల రెడ్డి సూచనల మేరకు రుద్రవరం రేంజ్ సిబ్బంది అహెూబిలం గ్రామ ప్రజలు కలిసి రిజర్వు అటవీ ప్రాంతం లోని అహెూబిలం సెక్షన్ అహెూబిలం సౌత్ బీటు చెల ప్రదేశము నకు సమీపంలో కంపార్ట్మెంట్ నెంబర్ 421 వద్ద మొక్కలను నాటడం జరిగిందన్నారు. అహెూబిలండిఆర్ఓ ముర్తుజా వలి, నూతల సెక్షన్ ఆఫీసర్ఎన్. శ్రీనివాస రెడ్డి ఆలమూరు సెక్షన్ ఆఫీసర్ ఎస్ మక్తర్ బాష, డి.వనిపెంట సెక్షన్ ఆఫీసర్ టి. రామకృష్ణ, సెక్షన్ ఆఫీసర్ డాగ్ స్క్వాడ్,మాబుఖాన్ అహెూబిలం సౌత్ బిట్ ఆఫీసర్,నాగ హుస్సేనయ్య రేంజ్ బీట్ స్టాఫ్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర - కర్నూల్ ఎడ్యుకేషన్ : జాతీయ, రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థల ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాది కార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్ధి, ఆరవ అదనపు జిల్లా జడ్జి పి.వాసు,కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకట హరినాథ్, కర్నూలు బార్ అసోసియేషన్ సెక్రటరీ వెంకటేశ్వర్లు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జిల్లా కోర్ట్ ఆవరణలో మొక్కలను నాటారు.

విశాలాంధ్ర - ఆదోని : జూన్ 5వ తేది ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం ఆదోని డిఎస్పీ కార్యాలయంలోని పోలీసు అతిథి గృహం వద్ద జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ మొక్కను నాటారు. వనమహెూత్సవం- 2025 కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి భవిష్యత్ తరాల కోసం పర్యావరణాన్ని కాపాడదామని, పర్యావరణాన్ని కాపాడుటలో ప్రతి ఒక్కరు తోడ్పాటును అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదోని డిఎస్పీ హేమలత, ఆదోని పట్టణ సిఐలు వి. నల్లప్ప, కె.శ్రీరామ్, రామలింగమయ్య, రాజశేఖర్ రెడ్డి, ఎస్సైలు పాల్గొన్నారు.

అతి తక్కువ ధరతోనే ఇంటికి కావలసిన ఇంటీరియర్ డిజైన్ తయారు చేస్తాం

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : అతి తక్కువ ధరతోనే ఇంటికి కావలసిన ఇంటీరియర్ డిజైన్లు తయారు చేస్తామని తార ఇంటీరియర్స్, హార్డ్ వేర్స్ నిర్వాహకులు అశోక్ కుమార్, ఆనంద్, రాజ వర్ధన్, దినేష్‌లు తెలిపారు. గురువారం స్థానిక సీతారాం నగర్‌లో తార ఇంటీరియర్ మరియు హార్డ్ వేర్ షాపును నిర్వాహకులు చిన్నారులతో కలిసి ప్రారంభించారు. అనంతరం నిర్వాహకులు మీడియాతో మాట్లాడారు. నాణ్యత ప్రమాణాలతో హార్డ్ వేర్స్ మెటీరియల్, సరికొత్త ఇంటీరియర్ డిజైన్లు కస్టమర్లకు అందుబాటు ధరల్లో లభిస్తాయన్నారు. కస్టమర్ల అభిరుచి మేరకు అత్యుత్తమ ఇంటీరియర్ డిజైన్లు ఇవ్వాలన్న లక్ష్యంతో ఉన్నామని, అందుకు అనుగుణంగానే పని విధానం ఉంటుందన్నారు.